క్లుప్తంగా

సామాజిక సేవకురాలికి సావిత్రి బాయి పూలే అవార్డు



జయను సన్మానిస్తున్న ఓక్ సంస్థ సభ్యులు

నూతనకల్ : దిర్శనపల్లి గ్రామానికి చెందిన ఆకారపు జయకు సావిత్రి బాయి పూలే జాతీయ అవార్డు లభించింది. ఆదివారం హైదరాబాద్‌లోని త్యాగరాజ గాన సభ ఆడిటోరియంలో ఆమె అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఓక్ స్వచ్ఛంద సంస్థ సేవా వ్యవస్థాపకుడు దైదా వెంకన్న మాట్లాడారు. సామాజిక రంగంలో విశిష్ట సేవలు అందించినందుకు అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు.

రోబోటిక్‌తో అత్యాధునిక చికిత్స



మాట్లాడుతున్న డాక్టర్ సునీల్ దాచేపల్లి

సూర్యాపేటటౌన్ : మోకాళ్ల నొప్పులకు రోబోటిక్‌తో అత్యాధునిక చికిత్స అందిస్తున్నట్లు యశోద ఆస్పత్రి సోమాజిగూడ సీనియర్ ఆర్థోపెడిక్, రోబోటిక్ జాయింట్ రిప్లేస్మెంట్ కీ హోల్ సర్జన్ డాక్టర్ సునీల్ దాచేపల్లి అన్నారు. సోమవారం సూర్యాపేటలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మోకాళ్ల నొప్పుల నివారణకు రోబోటిక్ సర్జరీ చాలా ఉపయోగపడుతుందని, జీవిత కాలంలో మరో శస్త్ర చికిత్స అవసరం ఉండదని తెలిపారు. అనంతరం రోబోటిక్ సర్జరీ చేయించుకున్న సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన మంత్రమూర్తి శంకరమూర్తి, సంజీవరెడ్డిలు తమ అనుభవాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సోమాజిగూడ యశోద ఆస్పత్రి సీనియర్ మేనేజర్ పరమేష్, అసిస్టెంట్ మేనేజర్ రామ్ ప్రకాష్ పాల్గొన్నారు.

నూతన ఇసుక విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నూతనకల్ : గృహ నిర్మాణం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన మన ఇసుక వాహనం విధానాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఎం. శ్రీనివాసరావు అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని బిక్కుమళ్ల గ్రామ శివారులో ప్రవహించే పాలేరు వాగులో ఇసుక రీచ్‌ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఇసుక అవసరమైన వారు ప్రభుత్వ వెబ్‌సైట్ ద్వారా అనుమతి పొందాలని కోరారు.

రైతు భరోసా రూ.15000 ఇవ్వాలి



మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

తుంగతుర్తి : ప్రభుత్వం రైతు భరోసా రూ.15000 ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎకరాకు రూ.15వేలు ఇవ్వాలని, రుణమాఫీ కాని రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, కందాల శంకర్ రెడ్డి, గడ్డం ఎల్లయ్య, దేవరాజు, ముత్తయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

అర్వపల్లి : 'లక్ష డప్పులు – వెయ్యి గొంతుకలు' కళానాయకుల కవాతును విజయవంతం చేయడానికై సోమవారం అర్వపల్లిలో మండల కవాతు నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీని జిల్లా అధ్యక్షుడు ఎర్ర అనుదీప్, జిల్లా ఉపాధ్యక్షుడు చెరుకు శైలేందర్, ప్రధాన కార్యదర్శి ఆకారపు ఉపేందర్, నియోజకవర్గ అధ్యక్షుడు చిప్పలపల్లి మల్లేష్‌ల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా సంపతి విష్ణు, ఉపాధ్యక్షుడిగా గంగదేరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా సూరారపు సైదులు, కార్యదర్శులుగా గంట మనోహర్, చెరుకు అల్లయ్య, కోశాధికారిగా పందిరి సురేందర్, సభ్యులుగా చిప్పలపల్లి అంజయ్య, మహంకాళి కిరణ్, చెరుకు శంకర్, అనిల్, నాగార్జున ఎన్నికయ్యారు.

వైభవంగా గాజులోత్సవం

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం 1000గాజులతో గాజులోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రాంబాబుఅయ్యంగార్, పవన్‌కుమార్, భక్తులు పాల్గొన్నారు.



గాజులోత్సవంలో పాల్గొన్న మహిళలు

విహారయాత్రలతో విజ్ఞానం

- పాఠశాలల ఆధ్వర్యంలో చారిత్రక కట్టడాలు, పుణ్య క్షేత్రాల సందర్శన
- క్షేత్రస్థాయి పర్యటనలతో విద్యార్థులకు విషయ పరిజ్ఞానం



నాగార్జున సాగర్‌కు వెళ్లిన వట్టిఖమ్మంపహాడ్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు(ఫైల్)

చివ్వెంల : ఏవైన ప్రదేశాల గురించి వినడం కన్నా నేరుగా చూడటతో పూర్తివిషయాలు తెలుసుకోవచ్చు. తరగతి గదిలో ఉపాధ్యాయులు బోధించే పాఠాలు వినడం కంటే కూడా వాటిని విద్యార్థులు ప్రత్యక్షంగా చూస్తే ఎంతోకాలం గుర్తుండిపోతుంది. విద్యార్థులకు ఏవైన ప్రదేశాల గురించి తెలియాజేయాలంటే వారికి విజ్ఞాన, విహార యాత్రలు ఎంతగానో ఉపయోగపడుతాయి. విహార యాత్రలు ఆహ్లాదం, ఆనందాన్ని ఇవ్వడం తోపాటు విజ్ఞానాన్ని అందిస్తాయి. ప్రస్తుతం పలు పాఠశాలల విద్యార్థులను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు జిల్లాతోపాటు రాష్ట్రంలోని పలుచోట్ల ఉన్న చూడదగిన ప్రదేశాలకు తీసుకెళ్తున్నారు. నాగార్జున సాగర్, నాగార్జున కొండ, వెయ్యిస్తంభాల గుడి, పాకాల చెరువు, ఉండ్రుగొండ గిరిదుర్గం, హైదరాబాద్‌లోని చూడదగిన ప్రదేశాలు, చారిత్రక కట్టడాలను వీక్షించేందుకు తీసుకెళ్తున్నారు. పర్యాటక ప్రదేశాలకు తీసుకెళ్లి పలు అంశాలను వివరిస్తున్నారు. ప్రతి ఏటా విద్యార్థులను ఫీల్డ్ విజిట్‌కు తీసుకువెళ్లే విధంగా విద్యాశాఖ ఆదేశాలు ఉన్నాయి. విహార యాత్రలు విద్యార్థుల ఆలోచన విధానం, పరిజ్ఞానాన్ని పెంచుతాయి.

విహారయాత్రకు వెళ్లడం ఆనందంగా ఉంది



విహార యాత్రకు తోటి విద్యార్థులతో వెళ్లడం ఆనందంగా ఉంది. నాగార్జున సాగర్, నాగార్జున కొండ, బుద్ధవనం, విద్యుత్ తయారీలను చూశాం. వాటి విశిష్టత తెలుసుకున్నాం. విహారయాత్రల ద్వారా అంశాలను నేరుగా వీక్షించడంతో ఎప్పటికీ గుర్తుండిపోతుంది.

– గామిని లావణ్య, పదవ తరగతి, జెడ్పీహెచ్ఎస్, వట్టిఖమ్మంపహాడ్

అవగాహన పెరుగుతుంది



విహార యాత్రలతో విద్యార్థులకు పర్యాటక ప్రదేశాలు, చారిత్రక కట్టడాలపై అవగాహన పెరుగుతుంది. ఎప్పుడూ తరగతి గదిలో ఉండే విద్యార్థులను విహార యాత్రలకు తీసుకువెళ్తే ఉల్లాసంగా గడుపుతూ కొత్త విషయాలు నేర్చుకుంటారు. విద్యార్థులను నాగార్జున సాగర్, బుద్ధవనం, నాగార్జున కొండ వంటి ప్రదేశాలకు తీసుకువెళ్లి వాటి ప్రాముఖ్యతను తెలియజేశాం.

– గోలి శ్రీనివాస్, హెచ్ఎం, జెడ్పీహెచ్ఎస్, వట్టిఖమ్మంపహాడ్

తుంగతుర్తి పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ తనిఖీ



తుంగతుర్తి పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న డీఎస్పీ రవి

తుంగతుర్తి : ప్రజలు అందించే ఫిర్యాదులపై సత్వరం స్పందించాలని డీఎస్పీ రవి అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా సోమవారం తుంగతుర్తి పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నేరాల నియంత్రణకు పోలీసులు శక్తి వంచన లేకుండా పనిచేయాలన్నారు. అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలను నిరోధించాలన్నారు. ప్రజలకు పోలీస్ సేవలను వేగంగా అందించాలని, పారదర్శకంగా పోలీసింగ్ ఉండాలని సూచించారు. మారుతున్న సాంకేతికతను పోలీసు సిబ్బంది ఎప్పటికప్పుడు అందింపుచ్చుకొని నేరాల నియంత్రణకు ఉపయోగించుకోవాలని సూచించారు. గంజాయి రవాణా, వినియోగం నిరోధించేలా బాధ్యతగా పని చేయాలన్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను పరిశీలించి, పోలీసు సిబ్బంది కిట్లు, పరేడ్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీను, ఎస్ఐ క్రాంతికుమార్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన



సూర్యాపేట టౌన్ : మాట్లాడుతున్న ట్రాఫిక్ ఎస్ఐ



మద్దిరాల : అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ వీరన్న

సూర్యాపేటటౌన్ : ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా సోమవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రోడ్డు భద్రతా నియమాలను సరిగా పాటించకపోవడం వల్లే తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. విద్యార్థి దశ చాలా కీలకమని, ఆ దశలోనే విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జీవీ. విద్యాసాగర్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, చంప్లా, పీఈటీ రేహమతుల్ల, హెల్త్ సూపర్‌వైజర్ జానీ పాషా, విద్యార్థులు పాల్గొన్నారు.

మద్దిరాల : ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని ఎస్ఐ ఎం.వీరన్న అన్నారు. సోమవారం జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఈఓ తండు వెంకటనారాయణగౌడ్, సిబ్బంది శ్రీను, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కృషితో సమస్యలు పరిష్కారం



కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

అర్వపల్లి : తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ కృషితో సమస్యలు ఎక్కడికక్కడ పరిష్కారం అవుతున్నాయని మాజీ సర్పంచ్‌లు జీడి వీరస్వామి, పాలెల్లి సురేష్ అన్నారు. మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో సోమవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏడాది పాలనపై విజయోత్సవం నిర్వహించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఏడాదిలో రూ.1500 కోట్లతో నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రత్నం మల్లేషం, చినతిరుమల్‌రావు, గుడిపల్లి వెంకట్‌రెడ్డి, వీరారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, జగన్, వీరారెడ్డి, పెద్దరాములు, నాగేందర్, బాలరాజు, రామారావు, మల్లయ్య, వెంకన్న, చంద్రయ్య, భాస్కర్, జానయ్య, ఉమేష్, రవీందర్, సుధీర్, ఫణీందర్, నాగేశ్వరరావు, మధు, యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీఆర్‌ను కలిసిన నాయకులు



ఆర్డీఆర్, సర్వోత్తంరెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

మద్దిరాల : మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన రెడ్డిగూడెం గ్రామానికి చెందిన కూజ ఎల్లేష్ సోమవారం హైదరాబాద్‌లో మాజీ మంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు రాంరెడ్డి దామోదర్‌రెడ్డిని, ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ ఎల్లేష్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బొబ్బిలి వెంకన్న, నాయకులు పాలబిందెల శ్రీనివాస్, పరిదుల గణేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే మందుల సామేల్



అన్నారంలో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సామేల్

తుంగతుర్తి : గ్రామాల అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం అన్నారంలో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి, సంగెం గ్రామంలో రోడ్డు పనులను ప్రారంభించి మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు. అందులో భాగంగానే అన్నారంలో రూ.12లక్షల వ్యయంతో భవన నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఇటీవల గురుకుల, వసతి గృహాల విద్యార్థులకు ఒకేసారి 40శాతం కాస్మొటిక్ చార్జీలను పెంచిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. రాష్ట్రంలో రూ.2లక్షల వరకు రైతు రుణమాఫీ చేశారని తెలిపారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి చిన్నారులతో ముచ్చటించారు. అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు ఆటల కోసం మౌలిక వసతులను కల్పిస్తానని హామీ ఇచ్చారు. అలాగే సంగెంలో సంగెం నుంచి నూతనకల్, సంగెం నుంచి తిమ్మాపురం వెళ్లే దారిలో రూ.12కోట్లతో బ్రిడ్జి పనులను ప్రారంభించారు. అలాగే సంగెం నుంచి అన్నారం మీదుగా తుంగతుర్తి హైవే వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. అన్నారంలో అంగన్‌వాడీ భవనానికి స్థలాన్ని విరాళంగా ఇచ్చిన పల్లా సుదర్శన్, పల్లా సత్యనారాయణను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, ఎంపీడీఓ శేషుకుమార్, సీడీపీఓ శ్రీజ, కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్‌పార్టీ నాయకులు దొంగరి గోవర్ధన్, రామచంద్రారెడ్డి, ప్రవీన్‌రెడ్డి, ఝాన్సీరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మారగాని వెంకన్న, మల్లేష్, జోహర్, సృజన్, వెంకన్న పాల్గొన్నారు.

ముమ్మరంగా వరి సాగు పనులు



డ్రమ్ సీడ్ పద్ధతిలో సాగు చేస్తున్న వరి



నాటు కోసం సిద్ధం చేసిన వరి నారు

- డ్రమ్‌సీడ్, వెదజల్లుడు విధానాలను అవలంబిస్తున్న రైతులు

ఆత్మకూర్(ఎస్) : నాన్ ఆయకట్టు ప్రాంతమైన ఆత్మకూరు మండల వ్యాప్తంగా యాసంగి వరి నాట్లు ఊపందుకున్నాయి. మండల వ్యాప్తంగా రైతులు చెరువుల కింద, బోరు బావుల మీద ఆధారపడి సాగుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో నాట్లు వేస్తుండగా కొన్ని గ్రామాల్లో రైతులు నారు సిద్ధం చేసుకుంటున్నారు. కొందరు రైతులు నాటుకు కూలీల కొరతతో డ్రమ్ సీడ్ పద్ధతిలో, వెదజల్లే పద్ధతిలో వరి సాగుకు మొగ్గు చూపుతున్నారు.

వేధిస్తున్న కూలీల కొరత..

రైతులు ఒకవైపు వరి నాట్ల కోసం నార్లు, దుక్కులు సిద్ధం చేస్తుండగా.. మరోవైపు నాటు వేసేందుకు కూలీల కొరత తీవ్రంగా మారుతోంది. ప్రస్తుతం వేరుశనగ, మిర్చి తోటలు వేరే పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. దీంతో నాటుకు కూలీల కొరత తీవ్రంగా ఉంది. బయటి నుంచి కూలీలు వస్తున్నప్పటికీ సరిపడా లేకపోవడంతో నాట్లు ఆలస్యమవుతున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రత్యామ్నాయ విధానాలు..

గతంలో మండల వ్యాప్తంగా వరినాట్లు కూలీలతోనే వేయించేవారు. రాను రాను కూలీల కొరత తీవ్రం కావడం, వరి సాగు విస్తీర్ణం పెరగడంతో రైతులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకుంటున్నారు. కూలీల కొరత నుంచి బయటపడడానికి వెదజల్లుడు, డ్రమ్సీడ్ పద్ధతిని అవలంభిస్తున్నారు. ఈ పద్ధతుల ద్వారా కూలీల ఖర్చుతోపాటు వివిధ రకాల ఖర్చులు, సమయం ఆదా అవుతున్నాయని రైతులు తెలుపుతున్నారు.

నారు సమయం దాటిపోతుంది

నాటు వేయడానికి కూలీలు దొరకడం లేదు. నారు సమయం దాటిపోతుంది. నాటుకు దుక్కి సిద్ధం చేసి ఉంచాము. కానీ కూలీలు సమయానికి రాకపోవడంతో తీవ్ర ఇబ్బంది అవుతోంది. కొందరు వెదజల్లే పద్ధతిలో సాగు చేస్తున్నారు. మేము నారు పోసుకొని నాటుకు ఇబ్బంది పడాల్సి వస్తుంది.

– మల్లారెడ్డి, రైతు

రైతు భరోసాపై ఇచ్చిన హామీ నెరవేర్చాలి



సూర్యాపేట : తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు



మద్దిరాలలో సూర్యాపేట-దంతాలపల్లి ప్రధాన రహదారిపై నిరసన..

సూర్యాపేట : రైతు భరోసా ఎకరానికి రూ.15వేలు ఇస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని అమలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ జీడి భిక్షం మాట్లాడారు. రైతు భరోసా రూ.12 వేలు ఇస్తామని రైతులను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాటసాని వెంకట్‌రెడ్డి, ఈదుల యాదగిరి, రమణరెడ్డి, సుదర్శన్, వాసుదేవరెడ్డి, నవీన్, నాగరాజు, రవి, కిరణ్, అశోక్, వినోద్ పాల్గొన్నారు.

మోసపూరిత హామీలతో రైతులకు అన్యాయం

మద్దిరాల : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో మోసపూరిత హామీలను ఇచ్చి రైతులకు తీవ్ర అన్యాయం చేసిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎస్ఏ.రజాక్ అన్నారు. రైతు భరోసా రూ.15వేలు ఇస్తామని చెప్పి కేవలం రూ.12వేలు ప్రకటించడం పట్ల నిరసన కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలోని సూర్యాపేట-దంతాలపల్లి ప్రధాన రహదారిపై నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, నాయకులు సూరినేని నర్సింహారావు, పాతూరి లింగారెడ్డి, వడ్డాణం మధుసూదన్, దామెర్ల వెంకన్న, కొలగాని వెంకన్న, రేసు వెంకన్న, ఉమామహేశ్వర్, అమృతరెడ్డి, సంజీవరెడ్డి, సోమనర్సయ్య, శ్రీను, సుధీర్, నర్సయ్య, రాంమూర్తి, వీరస్వామి, ఫరీద్, బీఎస్. నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



పెన్‌పహాడ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పెన్‌పహాడ్ : రైతులకు ఎకరానికి రూ.15వేలు ఇస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని సూర్యాపేట–గరిడేపల్లి ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, ఇంద్రసేనారావు, వినోద్, ధర్మయ్య, బిట్టు నాగేశ్వర్‌రావు, శ్రీను, జానకిరాములు, లింగయ్య, జగన్, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ



మద్దిరాల : టీపీటీఎఫ్ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్ఐ, ఎంఈఓ, తదితరులు



నూతనకల్ : క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న ఎంఈఓ రాములు నాయక్, తదితరులు



పెన్‌పహాడ్‌లో డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈఓ నకిరేకంటి రవి, తదితరులు



నాగారం : ఈటూరు జెడ్పీహెచ్ఎస్‌లో..



ఆత్మకూర్(ఎస్) మండల కేంద్రంలో..

మద్దిరాల : టీపీటీఎఫ్ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమానికి ఎస్ఐ వీరన్న, ఎంఈఓ తండు వెంకటనారాయణగౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పాల వీరన్న, జిల్లా ఉపాధ్యక్షుడు బండారు శ్రీనివాస్, మండల అధ్యక్షుడు గంపల సాల్మన్, గంగాధర సురేష్ కుమార్, కోడిపాక మల్లికార్జున, పొన్నాల వెంకటేశ్వర్లు, రాజేంద్రప్రసాద్‌రెడ్డి, శ్రీనివాస్, కర్ణాకర్, రజిత, శోభారాణి, రాజేశ్వరి, విష్ణుకుమార్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై పోరాటంలో ముందంజ

నూతనకల్ : విద్యా, ఉపాధ్యాయ రంగాల సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న పోరాటాల్లో టీపీటీఎఫ్ ముందంజలో ఉంటుందని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముప్పాని కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో టీపీటీఎఫ్ నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్‌ను ఎంఈఓ రాములు నాయక్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముప్పాని కృష్ణారెడ్డి, టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పాల వీరన్న, మండల అధ్యక్ష, కార్యదర్శులు కత్రోజు హరికృష్ణాచారి, దీకొండ మహేష్, మల్లయ్య, శ్రీనివాస్, కృష్ణవేణి, నాగేందర్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేసి సమాజ మార్పునకు నాంది కావాలని ఎంఈఓ నకిరేకంటి రవి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో డీటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జి. ఆనంద్‌భాస్కర్, మండల ప్రధాన కార్యదర్శి షేక్ ఉమర్, జిల్లా కౌన్సిలర్లు బొల్లెద్దు నరేందర్, గంటెపంగు వెంకటేశ్వర్లు, రాంబాబు, సతీష్, సునీత తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నాగారం : మండల పరిధిలోని ఈటూరు జెడ్పీహెచ్ఎస్‌లో టీపీటీఎఫ్–2025 నూతన సంవత్సరం క్యాలెండర్లు, డైరీని సోమవారం మండల విద్యాధికారి వాసం ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, నూతన పీఆర్సీని వెంటనే ప్రకటించాలని అన్నారు. ఈ సంవత్సరం విద్యారంగానికి ఎక్కువ మొత్తంలో బడ్జెట్ కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు వి.మల్లయ్య, ప్రధాన కార్యదర్శి బి.శ్రీనివాస్, టీపీటీఎఫ్ జిల్లా కౌన్సిలర్లు రవి, కృష్ణవేణి, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఉమ, కృష్ణమూర్తి, రాందాస్, మొగిలి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ డైరీ ఆవిష్కరణ

ఆత్మకూర్ (ఎస్) : టీపీటీఎఫ్ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను ఆత్మకూరు మండల కేంద్రంలో ఎంఈఓ ధారాసింగ్ సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు వెంకయ్య, ప్రధాన కార్యదర్శి తూర్పు శ్రీనివాస్, మల్లారెడ్డి, రామ చంద్రయ్య, శ్యామ్ కుమార్, చంద్రారెడ్డి, రఘు, మధుకుమార్, శ్రీదేవి, అన్నపూర్ణ చారి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



అనంతారంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న తూముల సురేష్‌రావు

పెన్‌పహాడ్ : గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు అన్నారు. సోమవారం పెన్‌పహాడ్ మండల పరిధిలోని అనంతారం గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని గ్రామాలను అభివృద్ధిపథంలో తీసుకెళ్తామని తెలిపారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లాల్‌సింగ్ తండాకు చెందిన ధరావత్ శ్యామ్ పదో తరగతి విద్యార్థులకు అందిస్తున్న ఆల్ ఇన్ వన్ పుస్తకాలను ఆయన అందజేశారు. అదే విధంగా గ్రామంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గజ్జెల సైదిరెడ్డి, మల్గిరెడ్డి సంజీవరెడ్డి, మైసయ్య, భూక్య శ్రీను, వెంకన్న, సామ సురేందర్‌రెడ్డి, పరశురాములు, శ్రీనివాస్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన అధ్యయనోత్సవాలు

చివ్వెంల : ఉండ్రుగొండ శ్రీలక్ష్మీ నర్సింహస్వామి ఆలయ ప్రాంగణంలో మూడు రోజులుగా జరుగుతున్న అధ్యయనోత్సవాలు సోమవారం ముగిశాయి. వేద పండితులు శ్రీమాన్ రవికుమార చార్యులు, అరవిందాచార్యులు ఆధ్వర్యంలో ఉత్సవాలను వైభవంగా, శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



పూజలో పాల్గొన్న భక్తులు

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

అర్వపల్లి : పర్సాయపల్లి గ్రామానికి చెందిన కుంభం పుష్పమ్మకు రూ.48వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరైంది. ఆ చెక్కును సోమవారం పుష్పమ్మకు మాజీ జెడ్పీటీసీ సభ్యుడు కొరపెడిత అవిలయ్య అందజేశారు. కార్యక్రమంలో కుంభం సోమయ్య, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కేజీబీవీలో వైద్యశిబిరం

అర్వపల్లి : అర్వపల్లిలో ఏర్పాటు చేసిన నాగారం కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయంలో సోమవారం వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. బాలికలకు అర్వపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ భూక్యా నగేష్‌నాయక్ పరీక్షలు జరిపి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ ప్రభాకర్, సీహెచ్ఓ బిచ్చునాయక్, హెల్త్ సూపర్‌వైజర్ వి. లలిత, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.